---

పల్లవి: ఒక్క పూట అన్నం కోసం ఎదురు చూడడం
జానెడంత ఊపిరి కోసం చేయి చాచడం

కడుపు కాలి కాలి ఇక్కడ బూడిద అవుతున్నా
మనిషి అన్న వాడికి మనసే లేకపోయెనన్నా
ఉన్న వాడు కొంచం ఇస్తే లేనివాడే ఉండడే
కళ్ళు తెరిచి చూడు దేవుడా అందరు నీ పిల్లలే ||పల్లవి||

అన్నీ ఉన్నా ఏదో కోరి చేయి చాచి అడిగే లోకం
పుట్టిన ప్రతివాడు ఇక్కడ పెద్ద బిచ్చగాడేరా
పుట్టబోయే మనవాడి కోసం ఉన్నవాడు కూడబెడితే
కూడు లేని వాడికి పాపం దేవుడు మాత్రం దిక్కురా

నువ్వెతికే ఆ ఏదో ఒకటి దొరకకపోదా నీకు
అవమానం ఎదురవును ఇక్కడ దిన దినము ప్రతి దినము
ఏమున్నదని ఇన్నాళ్ళుగా నీకు జీవించావురా నువ్వు
ఆ ధైర్యం నువ్వు వీడక ఉండరా నువ్వు దేవుడే అండరా నీకు ||పల్లవి||

కడుపు కాలి కాలి ఇక్కడ బూడిద అవుతున్నా
మనిషి అన్న వాడికి మనసే లేకపోయెనన్నా
ఉన్న వాడు కొంచం ఇస్తే లేనివాడే ఉండడే
కళ్ళు తెరిచి చూడు దేవుడా అందరు నీ పిల్లలే



www.telugulyrics.org